# సికోష్యం

## శ్రీ రావూరి భరద్వాజ

సీతాపతి: ఎక్కడికెళ్లావే తలుపు గొళ్ళెంబెట్టి? కొంపలో ఎవడన్నా జొరబడితే? అసలు కాలం ఎట్లావుంది? ఇన్నేళ్ళొచ్చినా ఇంటిమీద శ్రద్ధలేకపోతే ఎట్లా? ఇదేమిటే మెడక్రింద తెల్లగా

చిట్టి: నాన్నోవ్ మరే, వాళ్ళ అనసూయక్కాయ్ లేదూ? వాళ్లింటికి పేరంటాని కెళ్లాం నాన్నా

సీతా: ఇప్పుడు పేరంటమేమిటి? ఏం వాళ్లింట్లో దేముడికి పెట్టుకొన్నారా ఏమిటి?

సూరమ్మ: దేముడూ గాదు, నా శ్రాద్ధమూగాదు అనసూయ మొన్న ప్రసవించిందిగా ఇవ్వాళ బారసాల చేసుకొన్నారు అల్లుడేమో బస్తీనుంచి వొస్తూ వొస్తూ కాయలూ గట్రా పట్టుకొచ్చాడు గావును, వూళ్ళో అందర్నీ పేరంటానికి పిలిచారు

సీతా: అనసూయంటే ఆగుంటూరిచ్చిన పిల్లగాదూ

సూర: మరే

చిట్టి: నాన్నోవ్ అరటికాయలూ నారింజకాయలూ మరీ అవేంకాయలమ్మా ఎర్రగా గుండ్రంగా ఏంటమ్మా అవీ?

సూర: ఆపిలుపండ్లు.

సీతా: ఛఛ యాపిల్సు అవును ఇతగాడు గుంటూర్లో వుంటున్నాడు గావును

చిట్టి: అమ్మా! నాగ్గూడా వొక తళుకు టోపీ కుట్టించవే?

సీతా: తళుకుటోపీ ఏమిటే? టోపీ ఏమిటే చిట్టాం?

చిట్టి: అదిగాదు నాన్నా! గుండ్రంగా నల్లగా వుంటుంది దాన్నిండా మెరుపు మెరుపులుగా పూలు

సూరమ్మ: ఆఁ ఇదండీ! ఆ యబ్బాయి వొస్తూ వొస్తూ కొడుక్కు చిన్న జరీటోపీ కుట్టించుకొచ్చాడు

సీతాపతి: ఓహో అది నీ కెందుకే? ఛీఛీ అది పెద్దవాళ్లు పెట్టుకోగూడదమ్మా నువ్వు పెట్టుకుంటే - నలుగురూ నవ్వరూ?

చిట్టి: మరి వాళ్ళ బుల్లోడు పెట్టుకోలా?

సూరమ్మ: చిన్నపిల్లలు పెట్టుకోవచ్చు లేవమ్మా మహాతల్లీ, మరీ నీవన్నీ ఆడీలు నీ ప్రీడరు కోతలకు సమాధానాలు చెప్పలేక చస్తున్నానే ముందు

చిట్టి: నాన్నా మనగ్గూడా వొక బుల్లోడుంటే, మనింట్లోగూడా అటువంటి టోపీ వుంటుందా నాన్నా

సీతా: ఓసి నీ ఆలోచన అద్దాన్నంగానూ ఏం? ఆ టోపీ అంతబాగుందా ఏమిటే చిట్టీ!

సూరమ్మ: ఎందుకుండేది గాదమ్మా తెస్తాడు ఎందుకు తీసుకురాడూ? అతని కెక్కడో మంచి వుద్యోగమటకాదూ? మొన్న కనకయ్యే కనిపించి ఏదో మాటవరసగా చెప్పాడు అల్లుడికి నూటపాతిక రూపాయల జీతమని

సూర: ఇంకేం? భార్యాభర్తా యిద్దరూ నూటపాతిక, ఇద్దరకూ చక్కగా సరిపోతాయి పైగా పొలమూ పాడునూ వుండనే వుంది ఆ యింటినీ పొలాన్నీ కనిపెట్టుకొని తల్లి వూళ్ళోనే వుంటుంది మహాచక్కగా వుండేది మొన్నబోయిన శివరాత్రికి రెండేళ్లు వెళ్ళి మూడో ఏడు జొరబడుతుంది, ఇందిర పెళ్ళయి దాని రాత సరిగ్గా వున్నట్లయితే, ఇప్పటికి దాని కడుపున కాయ కాయవలసింది గాదూ?

చిట్టి: అక్కయ్యకా? అమ్మా! అమ్మోవ్! అక్కయ్యగ్గూడా బుల్లి అబ్బాయి పుడతాడంటే?

సూర: ఆఁ! పుట్టినట్టేవుంది దానిరాత చూస్తే.

చిట్టి: అక్కయ్యగూడా బుల్లిబ్బాయి పుడితే, ఎప్పుడూ నేనే ఎత్తుకొంటాను. నేనే కాళ్ళమీద పడుకోబెట్టి లాలపోస్తాను మా రీ మరమరాలు తిమ్మిరిబిళ్ళలూ కొనుక్కొని, నేనూ, బుల్లోడు ఇద్దరం తింటాం వాళ్ల సీతాం ఏడిపిసిగింజుకుచచ్చినా చీమ తలకాయంతైనా పెట్టను మొన్న అది లక్కపిడతలు కొనుక్కొని నాకు పెట్టిందెట్లా?

సూర: బుద్ధులు భూముతేలుతుంటే రాత గాడిదలు కాస్తున్నదట సరేగానీ ఇదిగో మిమ్మల్నే ఆ యబ్బాయి సంగతేమయినా తెలిసిందటండీ?

సీతాపతి: ఏం తెలుస్తుంది? ఎక్కడున్నాడని తెలుస్తుంది?

సూర: ఆ వూరివాళ్ళను కనుక్కొక పొయ్యారూ ఏమన్నా ఆచూకీ తెలిసేదేమో?

సీతా: ఊరివాళ్ళనేం కర్మం మొన్న వెళ్లినప్పుడు అతని స్నేహితుల్నీ బంధువుల్నీ గూడా కనుక్కొన్నాను

సూర: ఏమన్నారేమిటి?

సీతా: అసలు ఊరువుంటేనా ఏమన్నా అనటానికైనా చెయ్యటానికైనా? నాలుగైదు నెలల క్రిందట వచ్చి పొయ్యాడుట ఎక్కడో ఉద్యోగంకోసం ప్రయత్నం చేస్తున్నాడుటా అదేమో దొరికేటట్లుగానే వున్నదిటా. అట్లాగని తమతో అన్నాడని అన్నారు

(36-వ పేజీ చూడండి)

నమ్మకమైన నంజనగూడు ఔషధములు
కాశ్మీర్-కుసుం
కేశ వృద్ధికి
సాంటలక్స్
దురద తెగ గజ్జలు కాటులు మొటిమలకు
ప్రేమలీలా
ప్రసిద్ధమైన మైసూర్ ఊదువత్తులు
నంజనగూడు పండ్లపొడి ఫ్యాక్టరీవారి ప్రసిద్ధ ఔషధములను వాడుడు.
ది యునైటెడ్ ట్రేడర్స్ 84, బందర్ వీధి మద్రాసు.
బెజవాడ డిపో, సూర్యారావుపేట

# నికషం

(20 వ పేజీ తరువాయి)

సూర: పెళ్ళయి మూడేళ్లు కావటంలా!

ఈ మూడేళ్ళనుంచీ ఉద్యోగంకోసం ప్రయత్నం చేస్తుండటమూ అది పోస్తున్నట్లుగా వుండటమూ అయిపోయాయి.

సీతా: ఆః ఇహ వొకటే ఉద్యోగం దొరికిందిమరి ఉద్యోగం, ఆ తలమాసిన వాడికి ఉద్యోగ మిచ్చేదెవరే యీ భూప్రపంచంలో వాడికి పాతిక రూపాయల పని దొరికితే ఈ చెవ్వు కదపాయిచ్చుకుంటాను చూసుకో మరి తడాఖా

సూరా: మరి ఆ సంగతి తెలిసుండీ గూడా ఎందుకు అమ్మాయి నిచ్చారూ? కట్నాల బాధ తప్పుతుందిగదా అని మీ కొంప మీరు తీర్చుకున్నారు గానీ అవతల కలకాలం దాని బతుకు బండలయిపోతుందని మీరనుకోలేదు

సీతా: ఇందర నీ కొక్క దానికే కూతురయినట్లూ నాకు కానట్లూ నువ్వు మాట్లాట్టం చూస్తే నాకు ఆశ్చర్యం వేస్తున్నది కావాలని నేను చేశానంటావా ఈ ఘోరమంతా?

సూర: మరి అఖర్లేదని చేశారా? పెళ్ళయి పెదమనిషయిన కూతురు ఇంటబడి అల్లా అఘోరిస్తుంటే గోళ్ళు గిల్లుకొంటూ కూచునే మొగవార్ని మిమ్మల్నొకళ్లనే చూస్తున్నాను

చిట్టి: నాన్నా నాన్నా అక్కయ్య మరే గదిలోనే పరుపుమీద ముసుగు పెట్టుకొని ఏడుస్తున్నదే

సూర: ఏడువు తల్లీ ఏడువు తోడివాళ్ళంతా పచ్చగా కాపరాలు చేసుకొంటూంటే నా గతి ఇల్లా అయిందే భగవంతుడా అని నువ్వేడువు, కన్నకడుపు రాతి ఇట్లా బ్రదలయిందేమి భగవంతుడా అని నేనేడుస్తుంటాను

సీతా: మీ ఇదరి ఏడుపులూ సరలేక నేనేడుస్తాను సరిపోతుంది

చిట్టి: ఎందుకక్కయ్యా ఏడుస్తున్నావని అడిగితే విదిలి చికొట్టింది నాన్నా నేను ఊరుకోమన్నా వూరుకోకుండా వెక్కి వెక్కి ఏడుస్తున్నదే

సూర: ఇక వొకటే వూరుకోవటం ఆ వల్లకాట్లోకి పోయినప్పుడు ఏమండీ ఇంతే సంగతా దానికేమన్నా తిరుగుడు ఆలోచిస్తానంటారా?

సీతాపతి: ఓ దివ్యంగా ఆలోచిస్తా ఏ తిరుగుడు నుగురించి ఆలోచింపమంటావు? నువ్వేది చెబితే దాన్ని గురించి నా తెలివితేటలన్నీ వినియోగించి ఆలోచిస్తాను ఏం చెయ్యమంటావో చెప్పు?

సూర: మీవాదనా మరీ పెడకైవాదం నేను చెప్పినట్లు చెయ్యటమేమిటి? ఇదివరకు చేసినవన్నీ నేను చెబితేనే చేశారా?

సీతా: చెప్పకపోతే నేను స్వతంత్రించి చేసినపని వొక్కటి చూపించు చూతాం. నువ్వు భ్రమపడుతున్నావు, ఇదిగో బతుకు యింత అధ్వాన్నం కావటమల్లా కేవలం నా లోపమేనని ఇందులో నేను చేసిన పొరబాటేమిటో చెబితే ఒప్పుకొంటాను

సూర: అటువంటి త్రాష్టుడికిచ్చి

సీతా: ఇచ్చి చెయ్యటం తప్పంటావు నేనిచ్చానా? కానీ నేను చేసుకోమన్నానా అన్నానా? నువ్వూ నీకూతురూ చూసుకొన్నారు మాట్లాడుకొన్నారు



మీ యిద్దరి దగ్గరా మాట తీసుకొన్న తరవాతనే నేను తాంబూలాలు పుచ్చుకొన్నాను ఇందులో నా తప్పేమిటి? నేను కావాలని నీకూ, నీ కుటుంబానికీ చేసిన అఘాయిత్య మేమిటి?

సూర ఈ వరస మరీ బాగుంది అంటే శాస్త్రి బుల్లిమల్లయ్య, అంది రాకపోతే పోది మల్లయ్యట నాలుగ్గోడల మధ్యా మురిగి చచ్చే ఆడకుంకలు నరే నన్నారట, అందుకని పీకమీ యిచ్చి చేశారట మీరు చెప్పింది వినటమేనా, లేకపోతే ఆ యబ్బాయిని గురించి మేము యితరత్రా ఏమన్నా విన్నామంటారా! మొగవాళ్ళయి వుండి గూడా నలుగుర్ని లాలూచీగా అడగొద్దుటండీ?

సీతా ఎందు కడగలా? అడిగాను ఆ నలుగురూ ఆ పిల్లవాడు గుణవంతుడే నన్నారు జూదాయివేషాలు లేవన్నారు ఏ అయ్యదగ్గరైనా రెక్కలుముక్కొని పావలా డబ్బులు తేగల సమర్థుడే నన్నారు

సూరమ్మ: మరి ఇదేమిటీ?

సీతా అదే నేనూ అడుగుతున్నాను వాళ్లు చెప్పినమాటలే నీతో అన్నాను ఇందులో ఈనాటికీ ఒకటీ అబద్ధంగాదు ఆ యబ్బాయి గుణవంతుడు కనుకనే మాటికి మాడిచస్తూ, తయిగా పెళ్లాన్ని గూడా పంపించమని యాగీపెట్టటమో, లేకపోతే తనే ఇక్కడకై తాయించి మన ప్రాణాల్ని తోడెయ్యడమో చెయ్యలేదు

సూర ఇక యిది మూసుకొని మరవాలిసిందే మన బతుక్కి ఈడొచ్చినపిల్ల యింటబడి

సీతా ఇందిర సమర్తాడిందనీ, అది మనింట్లోనే వుందనీ నువ్వు మాటిమాటికీ నాకు జ్ఞాపకం చెయ్యక్కరలేదు

సూర: ఇక దానిగతి అంతేనంటారా!

చిట్టి నాన్నా అక్కయ్య అగ్గిపెట్టె ఇప్పించుకురమ్మంటున్నది దీపం వెలిగించాలంట

సీతా: ఇట్లా ఇట్లారా ఇదిగో చిట్టీ కాసిని మంచినీళ్లు తెచ్చిపెట్టమ్మా

చిట్టి: కరణంగారి బావియ్యా గుళ్లో బావియ్యా?

సీతా: కరణంగారి బావియ్యే మాడూ నాకు వొక తీవ కనిపిస్తున్నదే

సూర ఆ యబ్బాయిని తెచ్చి ఇక్కడే వుడేసుకొంటే ఏదో మనతోబాటే కలో గంజో తాగి

సీతా వాడా? నాయింట్లో వుండటమా! ఉండటంమాట దేముడెరుగు వాకిట్లో కాలుపెడితే, చెప్పు తీసుకొని తంతాను వాడి ముఖంచూస్తే నే పంచమహాపాతకాలు చుట్టుకొంటాయి ఆ ప్రయత్నాలన్నీ వినాడో పోయినై

చిట్టి ఇదిగో నాన్నా మంచినీళ్లు

సీతా: ఏదీ ఇదిగో గ్లాసు తీసుకెళ్ళు చిట్టీ

సూర ఎక్కడికే అట్లా చూస్తున్నావ్? ఒసేవ్ చిట్టాం! చీకట్లో ఏం ఆటలో దీని తలకాయాటలు!

సీతా ఇదివరకే వాడి తిండిక్రింద నోలెడు ఖర్చుపెట్టాం రెండు పూటలా కాఫీలు, ఫలహారాలు, సిగరెట్లు; ఆయనగారికి పైగా మెడకోక డోలు, స్నేహితుడు ఇంకా ఆ పెద్దవరు తిండిపెట్టి నా డబ్బుకు విలువలేకుండా చేసుకోలేను

సూర అదేం తాగటమోనమ్మా! ఉరికే కుడితి తాగినట్లు కాఫీ తెగతాగేవాడు

సీతా అది వాడి తప్పు గాదు ఇచ్చేవాళ్లుంటే నేనూ రోజుకు పాతికసార్లు తాగుతాను నరేలే ఏమిటంటే నా మనసులో అమ్మాయికి ఇంకో పెళ్లి చేదామని వుంది

సూర రామ రామ! బతికివుండగానే.

సీతా తప్పు లేదు ఇప్పుడు మొగుడు చచ్చిన తరువాత చాలామంది మళ్ళీ పెళ్లిళ్లు చేసుకొంటున్నారు బ్రతికుండి వీడు వుద్ధరించి పెడుతున్న దేమిటి గనక?

సూర నలుగురూ నవ్వరటండీ? అదీ గాక చేసుకొనేవాడు దొరకొద్దూ

సీతా మహా చక్కగా దొరుకుతాడు అమ్మాయినిగూడా అడిగిచూడు అది సరే నంటే

చిట్టి: నాన్నోవ్! నాన్నోవ్!! మరే, మనింటిముందే, గుర్రబ్బండి ఆగింది నాన్నా

సీతా గుర్రబ్బండీ! మనింటిముందు ఆగట మేమిటి?

సూర మా అక్కయ్య వొచ్చిందేమో లెండి

సీతా ఇవేమిటే? ఈ బుట్ట లేమిటే?? ఈ పరుపుచుట్ట ఎక్కడిదీ ???

సూర చిట్టే! లోపలికెళ్లి లాంతరు పెట్టుకురా అమ్మా!! తొరగా పో

సీతా ఆ అరటిగెల, ఈ మూట ఇదేదో గుడ్డలమూటల్లే వున్నది

సూర: ఏయ్ బండిమనిషీ! ఆ పూలబుట్ట ఇటు పెట్టు ఇటుఇటు

చిట్టి: ఇదిగో నాన్నా దీపం అహో నాకు అరటికాయలోయ్ నాకు అరటికాయలోయ్ బలే బలే మల్లెపూలు దవనం

సీతా: మనిషి కనుపించడేం ఇదిగో అన్నయ్యా వొదినేదీ

సూర అక్కయ్యా! అక్కయ్యా!! .

చిట్టి కాయలో అమ్మ అరటికాయలోయ్ కానీ? నవి అరటికాయలు. నాన్నా నీకు అరటికాయలు కావాలా?

రాం. అలా చూస్తావేమి టక్కయ్యా నేను రామమూర్తిని గాదూ? అబ్బీ ఆ చీరలమూట ఈ గడపలమీద పెట్టు . జాగర్తోయ్, నాయనా వందపాతిక తిన్న సిల్కుచీర అది, నాటురకం కాదు

చిట్టి బావా బావా వచ్చిరు — బావను పట్టుకు తన్నేరు, బావగారి ముక్కు — బాణం మల్లే నిక్కు

రాం: పిట్టలాంటి చిట్టీ—చిట్టిని పట్టుకు పెంట్టే ఏం చిట్టీ బావున్నావా? ఓరో రాకే, ఇదేమిటమ్మా, జుట్టంతా రేగి పోయిందీ అరే ఇదేమిటేవ్. మెడకు గంధం గూడా పూసుకొన్నావే

చిట్టి బావా నాకు కొనియ్యవ్

రాం ఒరేయ్ అబ్బీ, ఇదిగో పదిరూపాయలు నోటు చిల్లరలేదూ? పొద్దుణ్ణించి బాడిగ తోల్లేదుట్రా, ఇదిగో బావా, ఈ నోటుమార్చి వాడిదగ్గర్నుంచి చిల్లర తీసుకో అబ్బ పూరకో చిట్టీ అట్లా చొక్కా పట్టుకు వేళ్లాడవద్దు అట్లయితే నీకు డముకులబండి యివ్వను

సూర ఎక్కణ్ణుంచి నాయనా! ఇంటి దగ్గర అంతా కులాసాగా వున్నారా?

రాం తెలీదక్కయ్యా! నేను బెజవాడనుండి సరాసరి వొస్తున్నా రేపు ఎటుగూడీ ఆదివారమూ సెలవు అఫీసుకు సెలవు అందుకని చూసిపోదామని వొచ్చాను

సీతా ఏమిటీ! పద్నాలుగణాలా! రోడ్డుదగ్గర్నుంచి వూళ్లోకి పద్నాలుగణాలుటోయ్? ఎప్పుడన్నా బండితోలిన ముఖమేనా నీది? అవునోయ్ పక్షీ! చీకటి కాబట్టి అర్థరూపాయి లేకపోతే పావలే ఒప్పుకొన్నాడా? కుర్రవాడు తెలియక వొప్పుకుంటే

రాం ఇచ్చెయ్యవోయ్ బావా ముష్టి పద్నాలు


## సువర్ణ మేహ వంగరాజీయం

బలహీనత నడుమునొప్పులు కీళ్ళనొప్పులు కాళ్లమంటలు మూర్ఛ నోటిపూత రక్తపిత్తము అతిమూత్రము మధుమేహము, ధాతునష్టము జీర్ణించిన గనేరియా స్త్రీలశ్వేత, రక్తప్రదరములు మొ॥ సమస్తమేహములకు రామబాణము తులం రు 12/ వి పి అ 14

**ఇండియన్ మెడిసన్ హౌస్, విజయవాడ-2**

గత్తాలు పోతే పోయినై పథ్యాలుగణాలన్న మాటేకానీ ఏం పోస్తున్నాయి బావా ఈ రోజుల్లో ?

సూర : ఒసేవ్ చిట్టీ. అదేమిటే మనిషి కాళ్ళకట్టా చుట్టేసుకుంటావ్ ? లోపలి కెళ్ళి చెంబుతో నీళ్ళు.. మరే మ ర్యాందు కింటావ్ ? అమ్మాయ్ ఇందిరా. ఇందూ అబ్బాయొచ్చాడు అబ్బాయే ? తొరగా కాచిన నీళ్లు తీసుకురా..

సీతా అది నీళ్ళు తెస్తుంది గానీ నువ్వు కూచోమని కొత్త మంచమన్నా వాల్చవేం ?

రాం నాకు మంచం వాల్చటమేమిటి బావా ? కొత్తవాణ్ణా ఏమన్నానా ?

సూర ఇదిగో నాయనా నీళ్లు

సీతా కడుక్కోని ఈపై వుత్తరీయం కొట్టి తుడుచుకో...

చిట్టి బావా ! ఇందాక నేనూ వాళ్ళ సీతాం నేనూ చెమ్మచెక్కలాడాం బావా ? అదే మరే నాతో ఆడలేక కళ్లుతిరిగి కింద పడింది బావా...

సీతా ఒసేయ్ కొత్త కాఫీ పెట్ట రాదూ...మరీ పడునబడి పోచ్చా డన్నట్లుంది ఈ బట్టలు సర్ది పక్కగా—

రాం : సర్దదువుగానివుండు అక్కయ్యా. ఇదుగో — ఈ చీర చూడు. నూటపాతిక అయింది నీలంరంగులో వున్నదిగానీ, ఇంగుడు బాగుండదని ఈ కాఫీకలర్‌లో తీసుకొన్నాను. దీనిమీద ఈ ఆరుద్ర ఎరుపు బోజు

సీతా ఈ వుత్తరీయాలు పంచలేమిటే?

రాం. ఆఁ, కోటాలో చవగ్గావొస్తే నీకు వుంటైగదా అనుకొన్నాను, బావా. అవ్వే పదిమూరలున్నాయి. నీకు ఖచ్చితంగా సరిపోతయ్...

చిట్టి : ఆహాయ్ ఆహాయ్ నాకు పూలగౌనే నాకు పూలగౌనే...

రాం : నాకు చిన్నముద్దు పెడితే ఈ బూస్కు లిస్తాను ఏదీ చిన్నముద్దు. "ప్చ" యబ్బే వుప్పగా వుందే, ముద్దు.

సూర : ఎందుకు నాయనా బోలెడు డబ్బు ఈ పాడుకాయల ఎదాన పోశావు ? పుణ్యమా పురుషార్థమా ?

సీతా : అయ్యో నాముఖం మండిపోనూ ఇంకా నిలబడే వున్నావేం మూర్తీ కూర్చో- ముందు కూర్చో ఆఁహాఁహాఁ ముందు నువ్వు కూర్చో ఆ పంచెలు ఇలా ఇవ్వు ఆ కాయలు. ఇది చేబ్రోలు పుగాకా? అబ్బ చేబ్రోలు పుగాకు కాల్చి ఎంతకాలమయింది?

సూర : ఉండు నాయనా ముందు కొత్త కాఫీ పెట్టివొస్తాను. ఇవన్నీ తరువాత పట్టుకోవచ్చు

సీతా : ఒసేయ్ అమ్మి వొద్దులే, నేనే లేస్తానుండు. పట్టలో చుట్టకపోతే పాగాకు ఎండిపోతుంది.

రాం. చిట్టీ నీకు మంచి తాయం పెడతా. ఈ సంగతి చెప్పు. మా ఇందు అక్కయ్యేదీ. .

చిట్టి మరే మా అక్కయ్య ఇంటో వున్న.. దీ

రాం : రమ్మను ఈ చీర తీసుకెళ్ళమని చెప్పు. ఇటెక్కడికే ? బజారుకు పోతున్నావా? అక్కయ్యను పిలవమంటే

ఇదేమిటి? ఒంటరిగా విడిచిపెట్టి తలోక దారినా వెళ్లారేం?. ఇదుగో ఎవరక్కడ? పలకరేం? ఎవరూ, ఈ చీకట్లో నుంచున్నదీ, "ఇందూ !"... నువ్వేనా ఎంత కాలానికి నిన్ను కలుసుకొన్నాను ఇందూ ఇక ఫరవాలేదు వంద రూపాయలు శితమిస్తున్నారు ఇద్దరం సుఖంగా ఏదీ, అమ్మ దొంగా ఎంత గడుసుదానివే . ★

# ఒకనాటి నేస్తం

(10-వ పేజీ తరువాయి)

"అదొకటేనా ? ఇక్కడెవరన్నా వచ్చి దిగి అన్నాలువండుకుంటుంటారు వాళ్లకి అవీ యివీ చేసిపెడతాను వాళ్ళు ఓముద్ద పడేస్తారు . ఎవరికేనా మూటలు మోస్తాను వాళ్లు ఓ కానీనో, పరకో యిస్తారు మరీ కాకపోతే ఎవరో నిద్ర పోయేవాళ్ళని చూస్తాను ఒకటో రెండో దొరుకుతాయి..."

"దొంగతనమే !"

"కాక మరేమిటి ?"

"పోలీసులు పట్టుకోరూ ?"

నవ్వాడు "ఏడ్చారు వాళ్ళకిమాత్రం తెలియదూ ఏ దొంగతనమూ చెయ్యక పోతే—ముష్టి అడుక్కునేవాళ్లు పోలీసుల కెట్లా మామూళ్లిస్తారనీ—?"

" . . . . . "

"అసలు పోలీసువాళ్లు మమ్మల్ని దొంగతనం చేస్తేనే పట్టుకుంటారనుకున్నావా ? యిక్కడేది పోయినా మమ్మల్నందర్నీ పట్టుకుని చావ చితగ్గొడ్తారు దొంగతనం చేసినా, చెయ్యకపోయినా తన్నులు తప్పవాయె. దొంగతనం చెయ్యకుండా కడుపు మాడ్చుకోడమే తప్ప లాభం యేముంది ? తినే దెబ్బలు తింటూ—"

"చాలా అన్యాయం"

"ఈ రాజ్యంలో యింతే. చేసుకునే వాడికి పని దొరకదూ "

"ఏం ?"

"ఏం ? యేమిటి ? యిక్కడ నేను మూటలు మోస్తాను కాని నాలాంటివాళ్ళు కావలసినంతమంది వున్నారు యిక మా కందరికీ రోజంతకూ తలకో రెండు మూటలు దొరుకుతాయేమో! అంటే ఓ అణా గిడుతుం దన్నమాట "

" "

"అందుకనే నేను రంగూన్ పోతాను. అక్కడ పని జేసుకుని బ్రతకొచ్చుట మన దేశంవాళ్ళకి తప్పకుండా పని దొరకొచ్చుట అక్కడికే పోతాను "

"మళ్ళీ రావూ ?"

"ఎందుకు రాను ? మనకి అసలు స్వరాజ్యం వస్తాదట అది వచ్చాక వస్తాను. అప్పను యిక్కడే హాయిగా వుండొచ్చు "

"అదే మంచిపని "

"నిజంగా . వొట్టేసుకుని చెబుతున్నాను నిన్న మధ్యాన్నంనించీ కొళ్లాయి నీళ్ళు యిందాకటి ఐస్‌ఫ్రూట్‌లూ తప్ప మరేమీ దొరకనే లేదు ''

నాకు జాలివేసింది "జంతికలు కొందామా ?'' అన్నాను అనడమే ఆలస్యం . మూడు అణాల కానీ ముక్తసరిగా తినేశాడు. కాళీ కప్పును కొళాయి నీళ్లు పట్టించి నిలబడ్డాడు.

"రంగూన్ నిజంగానే వెళ్తావా ?''

"ఎప్పుడోనా ? యిప్పుడే మీతో పాటే మీ రెక్కే బండీలోనే విశాఖపట్నం వెళ్తాను అక్కడినించి ఓడెక్కి రంగూన్ పోతాను ''

అని ధీమాగా నిలబడ్డాడు. నాకూ సర్దాగానే వుంది.

"మళ్లీ మా స్వరాజ్యం వచ్చాక వస్తాను. యిక్కడే కనబడ్తాను కాకపోతే మీవూ రొస్తాను ''

మాతోపాటే బండి ఎక్కాడు. మేం మధ్యలో దిగిపోయాం అతను తిన్నగా వెళ్లిపోయాడు ఖచ్చితంగా రంగూన్ వెళ్తాడా కాదనడానికి వీల్లేదు అంత పట్టుదల గల మనిషి

ఇది పదేళ్ళక్రితం సంగతి మీలో కొందరైనా రంగూన్ వెళ్ళేవాళ్లుంటారు. అతను మీ కక్కడ కనపడితే—యీమాట కాస్త అతని చెవినివెయ్యండి. మీకు పుణ్యముంటుంది.

★